క్లుప్తంగా

కేయూలో ఆచార్యులకు సన్మానం



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అసోసియేట్ ఆచార్యులుగా పనిచేస్తూ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన ఆచార్య టి.యాదగిరిరావు, ఆచార్య పి.శ్రీనివాస్‌రావులను గురువారం హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి, కాకతీయ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. డాక్టర్ సోమనర్సయ్య, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ సుచిరితపాల్ పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల ఆధ్వర్యంలో..

పదోన్నతిపొందిన ఆచార్య శ్రీనివాస్‌రావుకు గురువారం కేయూలోని దివ్యాంగ విద్యార్థుల సంఘం బాధ్యులు అభినందనలు తెలిపారు. శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ, శ్రీదేవి, యుగేందర్, రాజు, సూరిబాబు, స్రవంతి, విజేంద్రప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



హసన్‌పర్తి: చింతగట్టులోని కాకోజీ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. భీమారంలోని జగతి గార్డెన్‌లో నిర్వహించిన ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనల ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఇంటర్ జూనియర్, సీనియర్‌ల్లో టాపర్‌లను శాలువాతో సన్మానించి, అభినందించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వై.కే.ఎస్, డైరెక్టర్లు తిరుపతి, అనిల్‌రెడ్డి, మధుకర్, సతీష్‌కుమార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

షూల పంపిణీ

కాజీపేట: ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కనీస అవసరాలను తీర్చడం కోసం స్వచ్ఛందంగా ముందుకొస్తున్న దాతలను మండల విద్యాశాఖ అధికారి రాంకిషన్ రాజు అభినందించారు. కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 102 మంది విద్యార్థులకు ఓ దాత షూ అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ, ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, జి.నెహ్రూలా, టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ పాల్గొన్నారు.

నియామకం

విద్యారణ్యపురి: తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ విద్యావంతులవేదిక రాష్ట్ర చైర్మన్‌గా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ఆచార్యులు సీహెచ్ దినేష్ కుమార్‌ను నియమించారు. ఈమేరకు గురువారం బండా ప్రకాష్ ఉత్తర్వులను దినేష్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ సలహాదారుడు పిట్టల రవీందర్, రాష్ట్ర బాధ్యులు డాక్టర్ గుండ్లపెల్లి శ్రీను, ఇమ్మడి గోపి, బొక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వేదికపై తాళ్ల పద్మావతి విద్యార్థులు

కరీమాబాద్: వరంగల్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ×సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌₹ అనే అంశంపై వివిధ దేశాల విద్యార్థులతో గురువారం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ చర్చలో తాళ్ల పద్మావతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. 20 దేశాలకు చెందిన పాఠశాలల విద్యార్థులతో జరిగిన చర్చలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులతో పాటు గైడ్ టీచర్లు శ్రీదేవి, సర్జులను చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ వరుణ్, ప్రిన్సిపాల్ స్వర్ణ అభినందించారు.

4న చైతన్య యూనివర్సిటీ స్నాతకోత్సవం

నయీంనగర్: ఈ నెల 4తేదిన హనుమకొండ కిషన్‌పుర చైతన్య(డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం)11వ స్నాతకోత్సవం నిర్వహించనున్నట్టు కులపతి ఆచార్య సీహెచ్‌వీ పురుషోత్తం రెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, వరంగల్ నిట్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి. రమణారావు, మాజీ మంత్రి బీఆర్‌ఎస్ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఎన్‌సీసీ విభాగానికి చెందిన సీనియర్ అండర్ ఆఫీసర్ శివశంకర్ ఢిల్లీ ఆర్‌డీ పరేడ్‌లో-2023 పాల్గొన్నాడని తెలిపారు. కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి.దామోదర్, రిజిస్ట్రార్ ఎం.రవీందర్, ఓఎస్డీ వీరవెంకటయ్య, ఇంజనీరింగ్ డీన్ శంకర్‌లింగం, గాదె రాంబాబు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందని విపక్షాల నాయకులు ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపుపై గురువారం నిరసనగా నగరంలో పలు చోట్ల ఆందోళనలు, రాస్తారోకోలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



దేశాయిపేటలో రోడ్డుపై ధర్నా



హన్మకొండ: ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు



ఖిలా వరంగల్: సీపీఐ ఆధ్వర్యంలో..



కాశిబుగ్గ: కాశిబుగ్గ జంక్షన్‌లో..



వరంగల్ చౌరస్తా: హెడ్‌పోస్టాఫీస్ సెంటర్‌లో..

అంగన్‌వాడీలకు వేతనం రూ.26వేలు ఇవ్వాలి

హన్మకొండ అర్బన్ /వరంగల్ రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం అంగన్‌వాడీ ఉద్యోగుల రెండో రోజు సమ్మెలో భాగంగా ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, జమున, రమాదేవి, స్వరూప, భాగ్యలక్ష్మి, సమ్మక్క, అరుణ, నిర్మల, ఉమాదేవి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. వరంగల్ కలెక్టరేట్ ఎదుట నిర్వ హించిన ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఎం.శారద, సి.హెచ్.విజయలక్ష్మీ, కె.రాజమ్మ, రాజ కళ, రాజేశ్వరీ, ఉమ, మహిముదా తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ కలెక్టరేట్ ఎదుట రాత్రిపూట నిరసన

గండ్ర సత్యనారాయణరావు గృహ నిర్బంధం

హన్మకొండ: కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావును పోలీసులు హనుమకొండలో గృహనిర్బంధం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అక్రమాలు నిరూపిస్తానని చేసిన సవాల్ నేపథ్యంలో గురువారం ఉదయం హనుమకొండ నక్కలగుట్టలోని సత్యనారాయణరావు స్వగృహానికి సుబేదారి సీఐ షుకుర్ నేతృత్వంలో పోలీసులు చేరుకున్నారు. ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి సత్యనారాయణ రావును గృహ నిర్బంధంలో ఉంచారు. అయినా సత్యనారాయణరావు కార్యకర్తలతో కలిసి భూపాలపల్లికి వెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి భూకబ్జా, అవినీతి, అక్రమాలను ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

హన్మకొండ: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం హనుమకొండ డివిజన్ కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అశాస్త్రీయమైన ఆచరణ సాధ్యం కాని టార్గెట్లు విధించి గ్రామీణ తపాలా ఉద్యోగులను అధికారులు, తపాలా శాఖ మానసిక వత్తిడికి గురి చేయడాన్ని నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండ అదాలత్ కూడలిలోని హనుమకొండ పోస్టల్ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా బొద్దున వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉద్యోగులపై బెదిరింపులు, మానసిక వత్తిడి ఆపకపోతే నిరవధిక సమ్మెకు వెనుకాడేది లేదని జేఏసీ నాయకులు హెచ్చరించారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు మర్రి కొమురారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాణిక్ థాక్రేకు కొత్తవాడ దర్రీస్



వరంగల్: ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు థాక్రేకు కొత్తవాడ దర్రీస్‌ను టీపీసీసీ చేనేత సెల్ సభ్యులు చిప్ప వెంకటేశ్వర్లు బహూకరించారు. గురువారం ఆయన హనుమకొండ రాంనగర్‌లోని కొండా దంపతుల ఇంటికి వచ్చిన సందర్భంగా నూలు దండతో ఆయనను సన్మానించారు. చేనేత రంగంపై విధిస్తున్న జీఎస్టీని తొలగించేందుకు పార్లమెంటులో మాట్లాడాలని కోరారు. అనంతరం నాయకులు మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, ఈవీ.శ్రీనివాస్, నల్గొండ రమేష్, కరాటే ప్రభాకర్‌లు థాక్రేను సన్మానించారు. కొండా మురళీ, సురేఖ, శ్రీధర్, రాజ్‌కమల్ ఉన్నారు.

బీజేపీ సంబురాలు



వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ సెంటర్‌లో..

హసన్‌పర్తి/వరంగల్ చౌరస్తా: ఈశాన్యరాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఆపార్టీ శ్రేణులు హర్షవ్యక్తం చేశారు. హసన్‌పర్తి మండలంలో స్వీట్లు పంచి, టపాసులు కాల్చారు. వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ సెంటర్‌లో సంబురాలు జరుపుకున్నారు. సంబురాల్లో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంచెంద్రారెడ్డి, మేకల హరిశంకర్,, బీజేపీ వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకుడు కుసుమ సతీష్, బాకం హరి శంకర్, రఘునారెడ్డి, రంజిత్, మార్టిన్ లూథర్, గోపి, రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

శేష వాహనంపై చైతన్యపురి శ్రీనివాసుడు



కల్యాణం జరిపిస్తున్న పండితులు

కాజీపేట: చైతన్యపురి కాలనీలో జరుగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగం గురువారం గోదాదేవి, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామిల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో శేష వాహనంపై ఊరేగించారు. ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో డప్పు, వాయిద్యాలతో భక్తులు దేవతామూర్తుల ఊరేగింపుగా గుడికి చేర్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్ కుమార్ గౌడ్, మేజర్ వడ్డెపల్లి నరేందర్, ఆలయ ప్రధాన అర్చకులు రఘురామాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల వితరణతో పాటు అన్నదానం చేశారు. గురువారం రాత్రి పద్మావతి, గోదాదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పంజాల అశోక్‌కుమార్ గౌడ్, మేజర్ వడ్డెపల్లి నరేందర్‌లు వధువరూలకు నూతన వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను డప్పు, వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకోచ్చి వేదపండితులకు అందజేశారు.

వేతనాలు పెంచాలని వినతి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న దినసరివేతన, లంప్సమ్, క్యాజువల్, కాంట్రాక్టు ఉద్యోగ, కార్మికుల వేతనాలను పెంచాలని సీఐటీయూ అనుబంధ తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వీసీకి వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేశిని రవికుమార్ కేయూలో గురువారం వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాస్‌రావును కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి వేతనాలు పెంచడంలేదన్నారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి వారి అర్హతలను బట్టి పదోన్నతులు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన ఉద్యోగులందరికీ క్యాష్ కాంపెన్సేషన్ బెనిఫిట్స్ రూ.10లక్షలు ఇచ్చి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవి, ఉపాధ్యక్షుడు చిరంజీవి, రాజేందర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

హసన్‌పర్తి: శ్రీ ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాల వాల్ పోస్టర్‌ను గురువారం హనుమకొండలోని ఎమ్మెల్యే రమేష్ తన స్వగృహంలో ఆవిష్కరించి, మాట్లాడారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్నిరకాల చర్యలు చేట్టాలని దేవదాయశాఖ అధికారులను ఆదేశించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ చింతల లక్ష్మణ్, కార్పొరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, దేవస్థాన కమిటీ సభ్యులు సృజన, త్యాగజార్, శ్రీనివాస్, భరత్, పార్థసారథి, శ్రీధరాచార్యులు, రవీందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

పరీక్షలు విధిగా రాయాలి

కాశోజీ సెంటర్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 4, 6వ తేదీల్లో జరగనున్న పరీక్షలను విధిగా రాయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి కాక మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం పరీక్షల వివరాలు వెల్లడించారు. జిల్లాలోని 69 జూనియర్ కళాశాలల్లో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. వార్షిక పరీక్షల్లో అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులై ఈ పరీక్షలకు హాజరు కాకపోతే ఫెయిల్ మెమో వస్తుందని పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు నుంచి 1గంట వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. 4న నైతిక, మానవ విలువలు, 6న పర్యావరణ విద్యపై పరీక్షలు ఉంటాయని వివరించారు.

నియామకం పూర్తిచేయాలి

కాశోజీ సెంటర్: ఈ నెల 10 నుంచి మొదలయ్యే బూత్ స్వశక్తికరన్ అభియాన్ కార్యక్రమానికి మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రజా గోస బీజేపీ భరో సా కార్నర్ మీటింగ్ విజయవంతంపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ బూత్ స్వశక్తికరన్ అభియాన్ కార్యక్రమ మండల కోఆర్డినేటర్ నియామకాల తర్వాత శక్తి కేంద్రాల వారీ గా అల్పకాలిక్ విస్తారక్ లను నియమించాలని నాయకులకు సూచించారు. బాకం హరిశంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెట్టుగుట్ట ఆదాయం రూ.5.30లక్షలు

మడికొండ: కాజీపేట మండలం మడికొండలోని మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ముగిసిన అనంతరం హుండీలోని కానులను గురువారం అధికారుల సమక్షంలో లెక్కించారు. హుండీలో భక్తులు వేసిన కానుకలద్వారా రూ.2,93,369తోపాటు, వివిధ టికెట్ల ద్వారా కలిపి మొత్తం రూ.5,30,802 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణధికారి శేషభారతి వెల్లడించారు. శివాలయం హుండీ ద్వారా రూ.2,55291, రామాలయ హుండీ ద్వారా రూ.38,078 సమకూరినట్లు తెలిపారు. దేవాదాయ- ధర్మాదాయశాఖ మహబూబాబాద్ విభాగం అధికారి కవిత పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణశర్మ, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్‌రెడ్డి, కుమారస్వామి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్, బుర్ర సంధ్యారాణి, శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది తదితరులు

కేఎంసీ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీని సస్పెండ్ చేయాలి

హన్మకొండ: వైద్యవిద్య పీజీ అభ్యసిస్తున్న ధరావత్ ప్రీతి మృతికి కారకులైన కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీ, ఎంజీఎం సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొండలోని అమర వీరుల స్థూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ వరంగల్ జోనల్ మహిళా కన్వీనర్ అడ్లూరి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రీ, కిశోర్, సునీల్, లోకేష్, ఆశిష్ పాల్గొన్నారు.

కేఎంసీని ప్రక్షాళ చేయాలి

ఎంజీఎం: కేఎంసీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రీతి న్యాయ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ప్రీతి మరణానికి గల కారణాలను తెలుసుకునేందుకు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కిషన్ నాయక్, మందకుమార్, భాస్కర్, సునీత ఉన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న సంఘాల నాయకులు

శ్రమజీవుల విముక్తి కోసం పోరాటాలు



సమావేశంలో మాట్లాడుతున్న దండి వెంకట్

వరంగల్ చౌరస్తా: శ్రమజీవుల ఆర్థిక రాజకీయ సామాజిక విముక్తి కోసం పోరాటం చేయడమే బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్‌ఎఫ్) లక్ష్యమని ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ అన్నారు. గురువారం వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని ఓంకార్ భవన్‌లో బిఎల్‌ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నర్ర ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకట్ మాట్లాడారు. ఆధిపత్య కులాల యాజమాన్యంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో అంటగాగడం బీఎల్‌ఎఫ్ వ్యతిరేకమన్నారు. ఎన్నికల్లో ఓట్లు రాలేదని సీపీఎం బీఎల్‌ఎఫ్ నుంచి బయటికి వెళ్లి మార్క్సిజం మూల సూత్రాలకు తిలోదకాలిచ్చిందని విమర్శించారు. అనంతరం బీఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు వనం సుధాకర్ మాట్లాడారు. ఇదిలా ఉండగా.. బీఎల్‌ఎఫ్ వరంగల్ పార్లమెంటు కన్వీనర్‌గా ప్రతాప్, కోకన్వీనర్‌గా మాస్ సావిత్రి, వరంగల్ తూర్పు కన్వీనర్‌గా గడ్డం నాగార్జున, కోకన్వీనర్‌గా ఐతం నాగేష్, పశ్చిమ కన్వీనర్‌గా ఎస్‌రెడ్డి హంసారెడ్డి, కోకన్వీనర్‌గా చీపురు ఓదయ్య, పరకాల కన్వీనర్‌గా నీల రవీందర్, కోకన్వీనర్ ఓదెల రాజన్న, భూపాలపల్లి కన్వీనర్‌గా పరికరాల భూమయ్య కోకన్వీనర్ కూస బుచ్చయ్య వర్ధన్నపేట కన్వీనర్‌గా మంద రవి, పాలకుర్తి కన్వీనర్‌గా గుగులోతు అరుణ్ నాయక్, స్టేషన్ ఘన్‌పూర్ బత్తిని కుమారస్వామి అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యులుగా ఎన్నికయ్యారని ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ వెల్లడించారు. కేడల ప్రసాద్, రవి, జగదీశ్వర్, ఓదేల రాజన్న, సాయి కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కాశిబుగ్గ: వరంగల్ 35 డివిజన్ శివనగర్ డాన్ బాస్కో నవజీవన్ వీధి బాలల ఆశ్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, గణపతి సచ్చిదానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు లక్ష్మీనారాయణ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, అనురాగ్ సొసైటీ అధ్యక్షుడు అనితారెడ్డి మాట్లాడుతూ.. కలుషిత నీరు, పరిసరాల అపరిశుభ్రత వల్ల అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. భోజనానికి ముందు.. తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవాలని పిల్లలకు సూచించారు. రవి, శారద, దివ్య, రాజు, ఉల్లాస పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో డాన్‌బాస్కో నవజీవన్ వీధి పిల్లల ఆశ్రమంలో పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల శ్రీరాములు మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం..

మల్లయ్య మృతి తీరని లోటు

కాజీపేట: గంగపుత్రుల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన ఏఎల్ మల్లయ్య మరణం గంగపుత్ర సమాజానికే కాకుండా బీసీ (ఎ) కులాల వారికి తీరని లోటని సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాక ఓంప్రకాష్, డాక్టర్ పాక వెంకటేశ్వర్లు అన్నారు. కాజీపేట మండల కేంద్రంలోని విష్ణుపురి ఎస్‌వీఎస్ పాఠశాల ఆవరణలో గురువారం మల్లయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైన నాగయ్య, ఆర్.లక్ష్మణ్ సుధాకర్, పాక భాస్కర్, సురేష్, వేణుమాధవ్, గోవు సంజీవ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని పలు కాలనీలకు శుక్రవారం కూడా నీటి సరఫరా బంద్ ఉంటుందని బల్దియా ఈఈ బీ.ఎల్ శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మసాగర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద గల 60 ఎం.ఎల్.డీ. పైప్‌లైన్‌లకు సంబంధించిన మరమతు పనులు పూర్తి కాలేదని పేర్కొన్నారు.

పరామర్శ

హసన్‌పర్తి: ఇటీవల మృతి చెందిన పలివేల్పుల మాజీ సర్పంచ్ చీకటి రవి కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రవి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నరేడ్ల శ్రీధర్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు బండారి సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గనిపాక విజయ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అల్వాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కబరస్థాన్‌లో పారిశుద్ధ్య పనులు

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణ సమీపంలో ఉన్న ముస్లిం కబరస్థాన్‌లో గురువారం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక గ్యాంగ్ వర్క్ పనులను చేపట్టారు. షబ్బీ భరత్ జగనేకి రాత్ పండుగ సమీపిస్తుండడంతో సమాధులను శుభ్రం చేసే పనులను కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ సూచన మేరకు పనులకు శ్రీకారం చుట్టారు.

'బైరెడ్డి' జన్మదిన వేడుకలు

హన్మకొండ చౌరస్తా: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా యువజన నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. వినయ్‌గౌడ్, నితిన్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అభిమానులు చందు, అతిక్, ప్రమోద్, వినోద్, భారత్, దేవేందర్ పాల్గొన్నారు,

చర్య తీసుకోవాలి

వరంగల్: కారును నిర్లక్ష్యంగా నడిపి తన భర్త పులుచేరి జంపయ్య(42)ను గాయపర్చిన డ్రైవర్ తోకల రామ్‌దాసుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎనుమాముల ఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన అంగన్‌వాడీగా పనిచేస్తున్న పులుచేరి సువర్ణ గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎనుమాముల పోలీస్‌స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎస్ఆర్‌నగర్‌లోని కిరాణం షాపు వద్ద కూర్చొని ఉండగా విద్యుత్‌శాఖ ఏడీఈ కార్యాలయంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రామ్‌దాసు నిర్లక్ష్యంగా కారు నడిపి జంపయ్యను ఢీకొట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.

నకిలీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

వరంగల్ రూరల్: నకిలీ పత్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై విచారణ జరిపి, అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని చిన్న వడ్డేపల్లి చెరువు ఆక్రమణ ఏరియాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్ గురువారం కలెక్టర్ గోపికి వినతిపత్రం అందజేశారు. వరంగల్ కాశిబుగ్గ చౌరస్తా నుంచి వెంకట్రామ థియేటర్‌కు వెళ్లే దారిలో సెంట్రల్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్ గోదాముల పక్కనే ఉన్న ఆజంజాహి మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యాలయం స్థలాన్ని కాపాడాలని కోరారు.

ఇద్దరికి గాయాలు

హసన్‌పర్తి: హనుమకొండ-కరీంనగర్ జాతీయ రహదారి మార్గమధ్యలో హసన్‌పర్తి సెంటర్‌లో రోడ్డు పక్కనే గుంత ప్రమాదకరంగా మారింది. నెల రోజుల క్రితం కేబుల్ కోసం ఈ గుంతను తవ్వి వదిలిపెట్టారు. కాగా, గురువారం రాత్రి ఇద్దరు యువకులు అదుపు తప్పి ఈ గుంతలో పడడంతో గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని ఆ గుంతలో నుంచి బయటికి తీసి, ఆస్పత్రికి తరలించారు. నేషనల్ హైవే అధికారులు, కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదని స్థానికులు పేర్కొంటున్నారు.


పీఆర్‌సీ ప్రకటించే వరకు పోరాటం

హన్మకొండ: విద్యుత్ ఉద్యోగులకు వెంటనే పీఆర్‌సీ ప్రకటించే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు అన్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ హనుమకొండ ఎస్ఈ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు ధర్నా చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్, మహేందర్ రెడ్డి, ఓదేలు, బుచ్చయ్య గౌడ్, శ్రీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

వరంగల్ రూరల్: జిల్లాలోని గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి షేక్ జహీరుద్దీన్ తెలిపారు.

నైపుణ్యాలు వెలికితీసేందుకే టెక్నోక్రాఫ్ట్



మాట్లాడుతున్న డాక్టర్ తిరుపతిరావు

ఖిలా వరంగల్: విద్యార్థుల్లోని ఆధునిక సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మకతను వెలికితీసేందుకు టెక్నోక్రాఫ్ట్-23 వేదిక కానున్నదని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతిరావు అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 2నుంచి 4 వరకు జరగనున్న జాతీయ స్థాయి టెక్నోకల్చరల్ స్టూడెంట్ ఈవెంట్ 'టెక్నోక్రాఫ్ట్-23' కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా వేడుకలను ప్రారంభించి, మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశ్, ప్రసాద్‌రావు, శశిధర్, శ్రీనివాస్, సలీమ్, సంతోష్, శ్రవణ్, మురళి, విజయ్, వేణు, గోపాల్, రియాజ్, సతీష్, శ్వేత, జరీనా బేగం ఉన్నారు.